

వాకతిప్పలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



సామర్లకోట సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దొరబాబు



శాంతివర్ధన దివ్యాంగుల పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న ప్రత్తిపాడు కో–ఆర్డినేటర్ గిరిబాబు



వాకతిప్పలో వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

క్లుప్తంగా

గొల్లప్రోలులో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



కారం మిల్లులో తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

పిఠాపురం: గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో ఉన్న కారం మిల్లుల్లో శనివారం ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు నిర్వహించారు. కాకినాడ ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీనివాస్, గొల్లప్రోలు తహసీల్దార్ కేవీ సత్యనారాయణ సమక్షంలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారంలో కల్తీ జరుగుతుందని వచ్చిన ఆరోపణలపై తనిఖీలు నిర్వహించామన్నారు. మిల్లుల్లో కల్తీ చేస్తున్నట్లు ఏ విధమైన ఆధారాలు లభించలేదని తెలిపారు. అయినప్పటికీ కారం శాంపిల్స్ సేకరించి టెస్టింగ్ కోసం ల్యాబ్‌కు పంపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఫుడ్ ఇనస్పెక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

200 మందికి వైద్య పరీక్షలు



శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

సామర్లకోట: స్థానిక సత్యనారాయణపురంలో ఉన్న గూడ్స్ వ్యాన్ స్టాండ్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆదివారం వ్యాన్ స్టాండ్ అసోసియేషన్ అధ్యక్షుడు ముత్యాల వెంకట రామారావు, కార్యదర్శి కందెల్ల భాగ్యరాజ్ ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. వ్యాన్ స్టాండ్‌లోని ఓనర్లు, డ్రైవర్లకు స్థానిక విజన్ ఆస్పత్రి డాక్టర్లు ఎస్ మహోన్నత్, డాక్టరు ఎన్ మాధురి బీపీ, సుగర్, కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. 200 మందికి వైద్య పరీక్షలు జరిగినట్లు సంఘ అధ్యక్షుడు వెంకటరామారావు తెలిపారు.

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ	
మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447
ప్రభుత్వాస్పత్రి	
సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్ధక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ–1	85558 71069
ఎంఈఓ–2	94410 73418
ట్రాన్స్‌కో ఏడీఈ	94408 12600
ట్రాన్స్‌కో ఏఈ	94408 12634
ట్రాన్స్‌కో ఏఈ రూరల్	94408 12686

కొత్తపల్లి మండల అధికారులు

తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజినీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594
కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్	99890 69546

ప్రజా సంక్షేమమే ఊపిరిగా..

- మాట తప్పని నాయకుడు జగన్
- ఘనంగా జననేత జన్మదిన వేడుకలు
- రోగులకు పండ్లు, పేదలకు దుస్తుల పంపిణీ
- రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులు



సామర్లకోట పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న దవులూరి దొరబాబు తదితరులు



పిఠాపురంలో కేక్ కట్ చేస్తున్న వంగా గీత, పార్టీ నాయకులు

సామర్లకోట: ప్రజల సంక్షేమమే ఊపిరిగా, వారికి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ దవులూరి దొరబాబు అన్నారు. జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి, ప్రసన్నాంజనేయస్వామి విగ్రహం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసిన ఏకైక నాయకుడని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోనికి వచ్చిన తర్వాత వాటిని మరిచారన్నారు. సిరి మానసిక దివ్యాంగుల కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులతో కేక్ కట్ చేశారు. దివ్యాంగ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాలలో ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, పెద్దాపురం జెడ్పీటీసీ సభ్యుడు గవరసాని సూరిబాబు, మున్సిపల్ వైస్‌చైర్మన్లు ఊబా జాన్‌మోజెస్, నెక్కంటి సాయిప్రసాద్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మన్యం చంద్రరావు, వైఎస్సార్ సీపీ అయ్యారక సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఆవాల లక్ష్మీనారాయణ, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కంటే వీర్రాఘవరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పాగా సురేష్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు తలారి దొరబాబు, పార్టీ కాకినాడ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు మోరంపూడి శ్రీరంగ, నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మేడిశెట్టి వీరభద్రం, మాజీ వైస్‌చైర్మన్ మోరంపూడి రమేష్, పెద్దాపురం పార్టీ అధ్యక్షుడు కాపుగంటి కామేశ్వరరావు, వినకొండ విష్ణుచక్రం, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వీరంరెడ్డి నాని, మహిళా అధ్యక్షురాలు సేపెని రూప, పట్టణ మహిళా అధ్యక్షురాలు పాలిక కుసుమ, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ వారా సుధాకర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కొత్తపల్లి: మండల వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. వాకతిప్పలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద పార్టీ మండలాధ్యక్షుడు ఆనాల సుదర్శన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. గ్రామంలోని వృద్ధులకు చీరలు, దుప్పట్లను పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు రావు చిన్నారావు, బండి దావీదు, కారే శ్రీనివాసరావు, జ్యోతులు చక్రబ్బాయి, ఎంపీటీసీలు రాయుడు విష్ణు, బరే రవి, వెంగళి సుబ్బారావు, బడే హల్లెలూయ, మేడే సూర్యప్రకాష్ రెడ్డి, రాపర్తి శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. నాగులపల్లిలో వైఎస్సార్ సీపీ నాయకుడు వడిశెట్టి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కునిశెట్టి నీలరెడ్డి, అబ్బిరెడ్డి సుబ్బిరెడ్డి, అబ్బిరెడ్డి రామచంద్రరెడ్డి, చింతపల్లి సత్యనారాయణ, వడిశెట్టి రామకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జన హృదయ నేత జగన్

పెద్దాపురం: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం పెద్దాపురం అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. పేదల పెన్నిధి, మాట తప్పని మడప తిప్పని నాయకుడు ప్రజాకర్షక పథకాలు ప్రవేశపెట్టి ప్రజా సంక్షేమ పాలన సాగిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలంటూ ప్రతి చోట భారీ మందుగుండు సామగ్రి, కేక్‌ను కట్ చేసి పేదలకు, ఆసుపత్రుల్లో రోగులకు పలు సేవా కార్యక్రమాలు అందించారు. ఈ సందర్భంగా పెద్దాపురం అర్బన్, రూరల్ ప్రాంతాల్లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో వైఎస్సార్ సీపీ పెద్దాపురం, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జులు దవులూరి దొరబాబు, ముద్రగడ గిరి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన జగనన్నకే సాధ్యమని ఆయన సేవలను కొనియాడారు.

మున్సిపల్ సెంటర్‌లో..

పెద్దాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ సెంటర్‌లో కేక్ కట్ చేశారు. పెద్దాపురం నియోజకవర్గ కో–ఆర్డినేటర్ దవులూరి దొరబాబు, పార్టీ అయ్యారక విభాగ రాష్ట్ర అధ్యక్షుడు ఆవాల లక్ష్మీ నారాయణ, జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, ఊబా జాన్ మోజెస్, వైస్ ఎంపీపీ మిరియాల రాజాలతో కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ సేవాతత్పర్యం, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేసిన మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని దొరబాబు అన్నారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కంటే వీర్రాఘవరావు. ముస్లీం మైనార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ జానీ, కౌన్సిలర్లు త్సలికి సత్యభాస్కర్, ఆరెళ్లి వీర్రాఘవులు, విడదాసరి రాజా,



పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న పెద్దాపురం కో–ఆర్డినేటర్ దొరబాబు

సేపేని సురేష్, దూది రాజు, సామర్లకోట పట్టణ అధ్యక్షులు పాగా సురేష్, కనపర్తి చీమదొర, మద్దాల శ్రీను, నాగబోయిన రాజుబాబు, సుందరెడ్డి రాజు, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శాంతివర్ధన పాఠశాలలో

మండలంలోని పులిమేరు శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో జననేత జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ కో–ఆర్డినేటర్ ముద్రగడ గిరి ఆధ్వర్యంలో కిర్లంపూడి మండల నాయకులు విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు రాయవరపు వీరబాబు, సత్య దంపతుల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముద్రగడ గిరి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు సేవ చేయడం అభినందనీయమన్నారు. జనేతన జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు విద్యార్థుల మధ్య చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం భారీ కేక్‌ను కట్ విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా అల్పాహారం వడ్డించారు.

గొంచాలలో జగన్ పుట్టిన రోజు వేడుకలు

సామర్లకోట: గొంచాల గ్రామంలో శనివారం రాత్రి మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఎంపీపీ బొబ్బరాతి సత్తిబాబు, కర్రి వెంకటసుబ్బారావు, ఎ.బాబురావు, ముమ్మిడి ప్రసాద్, ఎం.పాపారావు తదితరులు పాల్గొన్నారు.



గొంచాల గ్రామంలో కేక్ కట్ చేస్తున్న దొరబాబు తదితరులు



సామర్లకోట ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద రాజశేఖరరెడ్డి విగ్రహా నికి నివాళులు

జన్మదిన పండగ..ఆనందం నిండుగా..



గొల్లప్రోలులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వంగా గీత తదితరులు

పిఠాపురం: ప్రజల కోసం అనుక్షణం పరితపించే ఏకైక నాయకుడు వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి వంగా గీత అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం పిఠాపురం పట్టణంలో శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. జగన్ అభిమానులతో కలిసి వంగా గీత కేక్ కట్ చేశారు. నాయకులు, అభిమానులు, కార్యకర్తలకు కేక్, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పిఠాపురంలోని (సౌజన్య దివ్యాంగుల ట్రస్ట్) ఆశ్రమంలో దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. దివ్యాంగులకు భోజనాలు ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. సంక్షేమ సారథిగా ఆయన ప్రజల మనసు దోచుకున్నారని, అందుకే ఆయనకు ప్రజాదరణ ఎల్లప్పుడూ ఒకేలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కొప్పన శివనాథ్, వర్ధినీడి సుజాత, గండేపల్లి బాబీ, తలిశెట్టి వెంకటేశ్వరరావు, జ్యోతుల భీముడు, మొగలి అయ్యారావు, బోను దేవ, వజ్రపు వీరేష్, ఉలవల భూషణం, కొత్తపల్లి రమణబాబ్జి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి



పి. వేమవరం గ్రామంలో పర్యటించిన తహసీల్దార్ తదితరులు

సామర్లకోట: రైతుల భూమి సమస్యలు పరిష్కారించడానికి నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి అన్నారు. మండల పరిధిలో శనివారం పి.వేమవరం పంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు కు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ఈ రీ సర్వే గ్రామ సభలు నిర్వహించారన్నారు. రెవెన్యూ సదస్సుకు ఆరు అర్జీలు వచ్చినట్టు తహసీల్దార్ తెలిపారు. రెవెన్యూ సదస్సుకు ముందు ఎస్సీ కాలనీలో తహసీల్దార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు శ్మశాన వాటికకు స్థలం లేక ఇబ్బందులకు గురి అవుతున్నామని తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామంలోని బహిరంగ మరుగుదొడ్డి స్థలం ఉండడంతో దానిలో 50 సెంట్ల స్థలానికి పంచాయతీ తీర్మానం చేసి తనకు పంపాలని పంచాయతీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ పి.సీతారామాచార్యులు, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

తీరంలో అలజడి

- ఉవ్వెత్తున ఎగసిపడుతున్న అలలు
- కోతకు గురవున్న తీరం, మత్స్యకార గృహాలు



సామగ్రితో సురక్షిత ప్రాంతాలకు వెళ్తున్న మత్స్యకార మహిళలు



ఉప్పాడలో కోతకు గురైన ఇళ్లు

కొత్తపల్లి: తీర ప్రాంతంపై కడలి కన్నెర్ర చేస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో గత మూడు రోజులుగా తీరంలో అలలు ఉవ్వెత్తున ఎగసి పడుతున్నాయి. మండలంలోని ఉప్పాడ, కోనపాపపేట గ్రామాల్లో కెరటాల ఉధృతికి మత్స్యకారుల గృహాలు కళ్లెదుటే కడలిలో కలిసిపోతున్నాయి. తీరం, రోడ్లు, ఇళ్ల కోతకు గురవుతున్నాయి. మత్స్యకారుల గృహాల్లోకి సముద్రపు నీరు చొచ్చుకు రావడంతో గంగపుత్రులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. గృహాలతో పాటు వృక్షాలు, రోడ్లు, సముద్ర గర్భంలో కలుస్తున్నాయి. తుపానుల కారణంగా ఇప్పటికే ఉప్పాడ మత్స్యకార గ్రామం పూర్తిగా కోతకు గురైంది. తీరప్రాంతంలోని మత్స్యకారులకు గత ప్రభుత్వంలో పొన్నాడ శివారు శీలంవారిపాకలు సమీపంలో ఇళ్లస్థలాలు మంజూరు చేసి పట్టాలను అందజేశారు.

బెల్టు షాపులకు చెక్

- మండల సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం
- ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు వెల్లడి
- రూ.71,500 మిగులుతో మండల బడ్జెట్



ఎక్సైజ్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీటీసీ సభ్యుడు సూరిబాబు

సామర్లకోట: మండల పరిధిలోని 18 గ్రామాల్లో ఎక్కడా మద్యం బెల్టు షాపులు ఏర్పాటు చేయకుండా తీర్మానం చేస్తున్నట్టు ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు తెలిపారు. దానికి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. శనివారం ఎంపీపీ అధ్యక్షతన మండల బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం వివిధ శాఖాధికారుల సమీక్ష జరిగింది. ఎక్సైజ్‌శాఖ అధికారుల సమీక్ష సందర్భంగా పీబీ దేవం గ్రామ ఎంపీటీసీ సభ్యుడు మలకల సూరిబాబు మాట్లాడుతూ గ్రామంలో 11 బెల్టు షాపులు నడుస్తున్నాయని, ఎక్సైజ్ అధికారులు ఏమి చర్యలు తీసుకొంటున్నారని ప్రశ్నించారు. జి.మేడపాడుకు చెందిన బ్రాందీషాపు యజమాని ప్రజాప్రతినిధులు, విలేకరులు, అధికారులకు రూ.10 లక్షలు ఇస్తున్నానని, తమ షాపుల జోలికి వస్తే తప్పుడు కేసులు నమోదు చేయిస్తామని బెదిరిస్తున్నాడని సూరిబాబు ఆరోపించారు. ఎవరి బెదిరింపులకు తాను బయపడేది లేదని, అవసరం అయితే జిల్లా కలెక్టరు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తానని హెచ్చరించారు. దాంతో ఎంపీపీ జోక్యం చేసుకొని గ్రామాల్లో బెల్టు షాపులు లేకుండా చర్యలు తీసుకోవాలని సభ్యుల అంగీకారం మేరకు గ్రామాలల్లో బెల్టు షాపులు లేకుండా తీర్మానం చేస్తున్నట్టు ప్రకటించడంతో ఎంపీటీసీ, సర్పంచ్ చప్పట్లు కొట్టారు. బెల్టు షాపుల విషయాన్ని ఎక్సైజ్ సీఐ దృష్టికి తీసుకువెళతానని ఎక్సైజ్ హెచ్‌సీ వెంకటేశ్వర్లు తెలిపారు.

అసంపూర్తిగా జల్‌జీవన్ మిషన్ పనులు

ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు జల్‌జీవన్ మిషన్ పనులు పూర్తయినట్టు చెప్పుతున్నారని, ఎక్కడా పనులు పూర్తి కాలేదని ఎంపీటీసీ, సర్పంచులు ఆరోపించారు. వి.కె.రాయపురంలో పనులు మధ్యలో నిలిపివేశారని ఎంపీటీసీ సభ్యుడు శివకోటి శివరామకృష్ణ ఆరోపించారు. పీబీదేవం గ్రామంలోను పనులు అసంపూర్తిగా ఉండడంతో పాటు పైపులైను పనుల సమయంలో రోడ్లు, డ్రైన్లు ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. గ్రామంలోని ఓహెచ్‌ఆర్‌కు ట్యాంకు పూర్తి చేసుకొని ఆరు నెలలు గడచినా మోటారు ఎందుకు వేయలేదని ఆర్‌డబ్ల్యూఎస్ యేఈ సుభాషిణిని ప్రశ్నించారు. విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంతో కరెంటు బిల్లు చెల్లించల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాపవరం గ్రామంలో బోరు నుంచి బురద నీరు వస్తున్నా పట్టించుకోరా అని ఆ గ్రామ సర్పంచ్ కుంచం మాధవరావు ప్రశ్నించారు. గ్రామంలో నీటిని శ్యాంపిల్ తీసుకోవాలని ఎంపీపీ ఆదేశించారు. రైతుల వ్యవసాయ షెడ్ల మంజూరులో అవకతవకలు జరుగుతున్నాయని అన్ని గ్రామాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు ఆరోపించారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ కావాలని ఎంపీపీ సత్తిబాబు, ఎంపీడీఓ కె.హిమామహేశ్వరీకి సూచించారు. స్థలాలు ఉన్నవారు ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తుందని హౌసింగ్ ఏఈ అత్తిలి ప్రసాద్ తెలిపారు. వ్యాపారాలు చేసుకొంటున్న మహిళా సంఘాలకు రూ.లక్ష నుంచి రూ.ఐదు లక్షల వరకు బ్యాంకులు రుణాలు ఇస్తున్నట్లు ఏపీఎం జగదీశ్వరీ తెలిపారు.



ఎక్సైజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న ఎంపీపీ సత్తిబాబు

ప్రీమియం చెల్లించిన వారికే పంటల బీమా

ప్రస్తుత దాళ్వా సీజన్ నుంచి ముందుగా రైతులు ఎకరానికి రూ.630 పంట బీమా ప్రీమియం చెల్లించాలని ఆ విధంగా చెల్లించిన వారికి మాత్రమే పంటల బీమా వర్తిస్తుందని వ్యవసాయశాఖ ఏఈఓ ఎంవీ సతీష్ తెలిపారు. రైతు ప్రభుత్వం అంటే ఇదేనా అని సూరిబాబు ఎద్దేవా చేశారు. పీబీ దేవంలో రైతులు ధాన్యం అమ్మకాలు చేసినా దళారుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నారని సూరిబాబు ఆరోపించారు. సన్న, చిన్నకారు రైతులకు పూర్తి అన్యాయం జరుగుతుందన్నారు.

రూ.71,500 మిగులు బడ్జెట్ ఆమోదం

మండల ప్రజా పరిషత్ 2025–26 ఆర్థిక సంవత్సరానికి రూ.71,500లతో మిగులు బడ్జెట్ ను ఆమోదించారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి రూ.100,91,23000 ఆదాయం గాను, రూ.100,90,51,500 వ్యయంగా చూపారు. దాంతో 71,500 అంచనా మిగులుతో బడ్జెట్‌ను ప్రతిపాదించగా సభ్యులు ఆమోదించారు. అయితే 2024–25 ఆర్థిక సంవత్సంలో అంత్య నిల్వ లేకపోవడంతో ఈ సంవత్సర ఆదాయం నుంచి ఖర్చులు తీసి వేసి మిగులను చూపించారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

సామర్లకోట: స్థానిక సత్యనారాయణపురం, జయలక్ష్మీ థియేటర్ రోడ్డులో ఆదివారం ఉదయం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు ఇనకోట సురేష్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, సుగర్ పరీక్షలు ఉచితంగా చేసిన రోగులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు పేదలకు ఉచితంగా మందులు అందజేస్తారన్నారు. వైద్య శిబిరానికి వచ్చేవారు ఉదయం ఎటువంటి ఆహారం తీసుకోకుండా హాజరుకావాలన్నారు. ఆసక్తి కలిగిన వారు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రేషన్ బియ్యం పట్టివేత



పిఠాపురంలో స్వాధీనం చేసుకున్న బియ్యంతో అధికారులు

పిఠాపురం: స్థానిక రామా థియేటర్ ఏరియాలోని ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని శనివారం అధికారులు పట్టుకున్నారు. ఎంఎస్ఓ వీరాస్వామి, వీఆర్ఓ కామేశ్వరరావు ఆ ఇంటిపై దాడి చేసి 3200 కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం నిల్వ చేసిన ఉమా మహేశ్వరరెడ్డిపై 6ఏ కేసు నమోదు చేశారు. నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పోలీసులకు రిపోర్టు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.